వయోవృద్ధులు, దివ్యాంగులకు హోం ఓటింగ్

స్టేషన్‌ఘన్‌పూర్, మే 3 : పోలింగ్‌బూత్‌కు వెళ్లలేని వయోవృద్ధులు, దివ్యాంగులకు శుక్రవారం ఎన్నికల అధికారులు హోం ఓటింగ్ నిర్వహించారు. తొలిరోజు వృద్ధులు, దివ్యాంగులు 130మంది, ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా 15మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో డీఎస్ వెంకన్న తెలిపారు. నియోజకవర్గంలో 444 ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఈ నెల 5వరకు వందశాతం ఓటింగ్ జరిగేలా కృషి చేస్తామన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : తాటికొండలో ఓటు వినియోగించుకుంటున్న దివ్యాంగుడు రమేశ్

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నడువలేని దివ్యాంగు లు, 85ఏళ్లు పైబడిన వారి కోసం మండలంలోని ఆయా గ్రామాల్లో హోం ఓటింగ్‌ను శుక్రవారం నిర్వహించారు. హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్, కోనాయిచలం, రేగడితండాలో ప్రత్యేక పోలింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొనగా తహసీల్దార్ ఆంజనేయులు, ఎస్సై రవి పరిశీలించారు. వారు మాట్లాడుతూ 85 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులు గతంలో ఫారం-12ను సమర్పించగా వారి కోసం హోం ఓటింగ్ చేపట్టామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 3, 4, 5 తేదీల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో హోం ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న ఓటర్లు ఓటు హక్కును ఇంటి వద్దనే వినియోగించుకోవాలన్నారు.

నర్మెటలో..

నర్మెట : ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని వయోవృద్ధులు, దివ్యాంగులు ఇంటివద్ద ఓటుహక్కును వినియోగించుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 11మంది వృద్ధులు, 9మంది దివ్యాంగులు ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఓట్లు వేశారు. పోలింగ్ ఆఫీసర్ శ్యాం, రవి పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : పాలకుర్తి నియోజకవర్గంలో 134 హోం ఓటింగ్ ఓట్లు పోలైనట్లు రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. శుక్రవారం మొదటి దశ హోం ఓటింగ్ నిర్వహించామన్నారు. 3, 4 తేదీలతో పాటు 8వ తేదీన కొనసాగుతుందన్నారు. పాలకుర్తి నియోజక వర్గంలో 269ఓట్లకు గాను తొలి రోజు 134ఓట్లు పోలైనట్లు చెప్పారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు యగు శ్రీ మెవ్వ చంద్రశేఖర్ తండ్రి: జగన్నాదమ్, వయస్సు: 44 సం.లు., వృత్తి: వ్యాపారం, నివాసం: 5-416/ విఐర్ ఎంక్లేవ్, ఫ్లాట్ నెం.402, దీప్తిశ్రీ నగర్, రోడ్ నెం.24, మదీనగూడ, కె.వి.రంగారెడ్డి జిల్లా, తెలంగాణ గారు, 1) శ్రీ పి.మహేందర్ రెడ్డి తండ్రి: దుర్గారెడ్డి, నివాసం: ఇ.నెం.4-49/3, సాయిసంతోష్ నగర్, నియర్ దత్తసాయి కాలని, నాగారం, కీసర, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గారి యొక్క భూమి సర్వే నెం.478/A/ 1/2/1/2 లో ఎ.1-35 గు.లు. 2) శ్రీ కొల్లి హరిప్రసాద్ రావు, తండ్రి: వీరభద్రారావు, నివాసం: ఫ్లాట్ నెం.1014, స్వేర్ బి-బ్లాక్, రోడ్ నెం.01, మాదపూర్ హిల్స్, పి.జె.ఆర్. ఎంక్లేవ్, చందానగర్, పేరిలింగంపల్లి, కె.వి. రంగారెడ్డి జిల్లా గారి యొక్క భూమి సర్వే నెం.478/A/1/2/2 లో ఎ.1-00 గు.లు., సర్వే నెం.497/C/2 లో 0-20 గు.లు., సర్వే నెం. 497/D/1 లో 0-18 గు.లు., సర్వే నెం.486/G/1 లో 0-10 గు.లు., 3) శ్రీ ఉప్పల రామకోటేశ్వరావు తండ్రి: సుబ్బారావు గారి యొక్క భూమి సర్వే నెం.478/C/2/2 లో ఎ.0-20 గు.లు., 4) శ్రీ ఆరిపాక వెంకటపవన్ తండ్రి: ఎ.వి.ఎల్.నర్సింహ్మారావు గారి యొక్క భూమి సర్వే నెం.478/C/2/ 1 లో ఎ.1-20 గు.లు. పెద్దరాంపర్తి గ్రామం, జనగామ మం. & జిల్లా వాస్తవ్యుల యొక్క స్వంత హక్కు భుక్తులో కలిగిన్న అట్టి వ్యవసాయ పట్టా భూమిని ఇరువురు కలిసి వారి అవసరాల నిమిత్తం నా క్లయింట్ యగు మెవ్వ చంద్రశేఖర్ గారికి అమ్మజూపగా, నా క్లయింట్ కొనుగోలు చేయుటకు దిని:03-05-2024 రోజున అంగీకరించడమైనది. కావున పై సర్వే నెంబర్లలోని వ్యవసాయ భూమిని నా క్లయింట్ కొనుగోలు చేస్తున్నందున ఎవరైనా ఎలాంటి ఆక్షేపణలు, అభ్యంతరములు, హక్కులు తనఖాలు, కోర్టు కేసులు మొదలగునవి ఏమైన ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన వెంటనే ఈ క్రింద తెల్పిన చిరునామాకు (7) రోజులలోపు సంబంధిత ఆధారాలతో సంప్రదించగలరు, లేనచో నా క్లయింటు విక్రయదారులకు పూర్తి విక్రయ ధనంను చెల్లించి ధరణీ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. గడువు తదుపరి వచ్చే అభ్యంతరములు చెల్లనేరవు.

1) శ్రీ పి. మహేందర్ రెడ్డి గారియొక్క వ్యవసాయ భూమికి హద్దులు ఉత్తరం: పెద్దరాంచర్ - పాలచన్నపేట రోడ్, దక్షిణం: కె.మనోహర్ రెడ్డి గారి వ్యవసాయ భూమి తూర్పు : గోవర్ధన రాజు గారి వ్యవసాయ భూమి పడమర: గోవర్ధన రాజు గారి వ్యవసాయ భూమి.

2) శ్రీ కొల్లి హరిప్రసాద్‌రావు గారి యొక్క వ్యవసాయ భూమికి హద్దులు సర్వే నెం.478/A/1/2/2 లో ఎ.0-20 గు.లకు హద్దులు: ఉత్తరం: పెద్దరాంచర్ - పాలచన్నపేట రోడ్, దక్షిణం: కె.మనోహర్ రెడ్డి గారి వ్యవసాయ భూమి, తూర్పు : గోవర్ధన రాజు గారి వ్యవసాయ భూమి పడమర: గోవర్ధన రాజు గారి వ్యవసాయ భూమి. సర్వే నెం.497/C/2 లో ఎ.0-20 గు.లకు హద్దులు: ఉత్తరం: గోవర్ధన రాజు గారి వ్యవసాయ భూమి దక్షిణం: అల్ల రఘుమారెడ్డి గారి వ్యవసాయ భూమి తూర్పు : అల్ల గిరిధర్ రెడ్డి గారి వ్యవసాయ భూమి పడమర: కె. మనోహర్‌రెడ్డి గారి వ్యవసాయ భూమి. సర్వే నెం.486/G/1 లో 0-10 గు.లకు హద్దులు: ఉత్తరం: పెద్దరాంచర్ - పాలచన్నపేట రోడ్, దక్షిణం: కొత్త రాజు & ఇతరుల వ్యవసాయ భూమి తూర్పు : కె.మనోహర్ రెడ్డి గారి వ్యవసాయ భూమి పడమర: జయపాలెడ్డి గారి వ్యవసాయ భూమి

3) శ్రీ ఉప్పల రామకోటేశ్వరావు గారియొక్క వ్యవసాయ భూమికి హద్దులు: సర్వే నెం.478/C/2/2 లో ఎ.0-20 గు.లకు హద్దులు:ఉత్తరం: పి.గోవర్ధన రాజు గారి వ్యవసాయ భూమి దక్షిణం: అల్ల రఘుమారెడ్డి గారి వ్యవసాయ భూమి తూర్పు : అల్ల గిరిధర్ రెడ్డి గారి వ్యవసాయ భూమి పడమర: కె.మనోహర్ రెడ్డి గారి భూమి

4) శ్రీ ఆరిపాక వెంకటపవన్ గారియొక్క వ్యవసాయ భూమికి హద్దులు సర్వే నెం.478/C/2/1 లో ఎ.1-20 గు.లకు హద్దులు: ఉత్తరం: పి. గోవర్ధన రాజు గారి వ్యవసాయ భూమి దక్షిణం: అల్ల రఘుమారెడ్డి గారి వ్యవసాయ భూమి తూర్పు : అల్ల గిరిధర్ రెడ్డి గారి వ్యవసాయ భూమి పడమర: కె.మనోహర్ రెడ్డి గారి భూమి.

నా క్లయింట్ యొక్క ఆదేశానుసారము ఈ బహిరంగ ప్రకటన జారీచేయనైనది.

జనగామ, తేది: 03-05-2024

సం/- **కందుల దాసు** B.A., LLM.,
న్యాయవాది, జనగామ.

కడియం శ్రీహరికి నైతిక విలువల్లేవ్

- దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- హామీలు నెరవేర్చని కాంగ్రెస్, బీజేపీని ఓడించాలి..
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- దళిత కార్డుతో రిజర్వేషన్లు అనుభవించిన కడియం..
- స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య


సమావేశంలో మాట్లాడుతున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జఫర్‌గఢ్, మే 3 : బీఆర్ఎస్‌లో పదేళ్లపాటు ఎన్నో పదవులు అనుభవించి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరికి నైతిక విలువలు లేవని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. కారు గుర్తుపై గెలిచిన శ్రీహరికి దమ్ముంటే ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ విజయం కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీనియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని కడియం శ్రీహరి అన్ని విధాలుగా నష్ట పరిచారన్నారు. నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాల, మున్సిపాలిటీ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి, ఫైర్ స్టేషన్, టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులను అడ్డుకున్న వ్యక్తి కడియం శ్రీహరి అని ఆయన విమర్శించారు. టీడీపీలో నాడు దివంగత ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అధికార దాహంతో చంద్రబాబు పంచన చేరిన కడియం శ్రీహరి మూడు సార్లు ఓడిపోయారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం సాకారమవుతున్న తరుణంలో అధికార దాహంతో నాడు కేసీఆర్ చెంతకు వచ్చారని గుర్తు చేశారు. అయినా బీఆర్ఎస్‌లో ఎంపీగా, ఎమ్మెల్సీగా, ఉపముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా పార్టీ అధినేత కేసీఆర్ పదవులు ఇచ్చి గౌరవించడంతోపాటు శ్రీహరి కూతురుకు ఎంపీ టికెట్ ఇస్తే కాంగ్రెస్‌లో చేరి బీఆర్ఎస్‌కు ద్రోహం చేశారని విమర్శించారు.

హామీలు నెరవేర్చని కాంగ్రెస్, బీజేపీని ఓడించాలి..

ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో ఓడించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలను నమ్మించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పేద మహిళలకు నెలకు రూ.2500, ఆసరా పింఛన్‌దారులకు రెట్టింపు పింఛన్, రైతులకు రూ.2లక్షల పంట రుణాల మాఫీ అమలు చేయలేదని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పోరాడిన డాక్టర్ మారే పల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

దళిత ద్రోహి కడియం శ్రీహరి.. మాజీ ఎమ్మెల్యే రాజయ్య

దళిత కార్డుతో రిజర్వేషన్లు అనుభవిస్తున్న దళితద్రోహి కడియం శ్రీహరి అని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరి తన కూతురు కావ్యను వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో దింపారని ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో మాదిగలు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని కోరారు. స్టేషన్ ఘన్‌పూర్ గడ్డమీద పుట్టిన అసలైన మాదిగ బిడ్డను నేను అని రాజయ్య వివరించారు. దళితుడినని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి తన కులం బైండ్ల అని చెప్పగలరా అని రాజయ్య విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశంలో నియోజకవర్గ నాయకులు మహేందర్‌రెడ్డి ఆకుల కుమార్, కడారి శంకర్, యార సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు తాటికాయల వరుణ్‌కుమార్, పెంతల రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ గబ్బెట బుచ్చయ్య, నాయకులు యార నీలమ్మ, ఎల్లమ్మ, కవిత, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ నజీర్, మండలంలోని ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీ రాజయ్య

సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

బీఆర్ఎస్ నేత మెట్టు శ్రీనివాస్

కొడకండ్ల, మే 3 : లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్, పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నేతృత్వంలో శనివారం జరిగే క్లస్టర్ స్థాయి సమీక్ష సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ ఈజీఎస్ సభ్యుడు అందె యాకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కైరో జు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎండీ అసీఫ్, నాయకులు బాకీ ప్రేమ్‌కుమార్, జక్కుల విజయమ్మ, మసురం వెంకటనారాయణ, దీకొండ రమేశ్, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీశ్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్యా మంగ్యానాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ బాబర్, ఎస్సీసెల్ అధ్యక్షుడు వల్లూరి రామస్వామి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు శ్రీనివాస్

మొక్కలను సంరక్షించాలి : ఎంపీడీవో

బచ్చన్నపేట, మే 3 : వేసవి నేపథ్యంలో మండలంలోని పల్లెప్రకృతి వనాలు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, డంపింగ్‌యార్డులు, శ్మశానవాటికల్లో నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో రఘురామకృష్ణ సూచించారు. శుక్రవారం మం డలంలోని ఆలింపూర్‌లో పల్లెప్రకృతి వనం, నర్సరీని ఆయన పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా రెండు రోజులకోసారైనా నీళ్లు పట్టాలన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలను సైతం సంరక్షించాలన్నారు. కార్యదర్శులు ట్యాంకర్ డ్రైవర్లను ఓ రోజు చెత్త సేకరణకు, మరో రోజు ట్యాంకర్‌కు పంపించాలన్నారు. వీధులను, డ్రైనేజీలను శుభ్రం చేయించాలని కోరారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. కారోబార్ మురళి, ఫీల్డు అసిస్టెంట్ పాకాల రాజేశ్వర్, వనసేవక్ పోలె బోయిన నర్సింహులు, వాచర్లు సరిత, శ్రీరాములు, సావిత్రి పాల్గొన్నారు.

ఆలింపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న రఘురామకృష్ణ

'మాదిగలకు ద్రోహం చేసిన కాంగ్రెస్'

జనగామ చౌరస్తా, మే 3 : రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80లక్షల జనాభా ఉన్న మాదిగలను రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్రలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్‌మాదిగ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని మూడు ఎంపీ స్థానాల్లో మాదిగలకు కాంగ్రెస్ ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుంచి మాదిగలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెస్సీ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్, నాయకులు గువ్వల రవి, సోమరాజు, రాము, శ్రావణ్, రవి, ఉపేందర్ పాల్గొన్నారు.

'విద్యుత్ ఆదాకు సహకరించాలి'

దేవరుప్పుల, మే 3: విద్యుత్ ఆదా విషయంలో వినియోగదారులు శ్రద్ధ పెడితే ఆర్థిక భారం తగ్గడమేగాక, సంస్థకు సహకరించిన వారవుతారని జిల్లా ఆపరేషన్ డీఈ లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. విద్యుత్ భద్రతావారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు. లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఇంట్లో ఎవరూ లేకుంటే లైట్లు, ఫ్యాన్లు వేయొద్దని, ఎల్‌ఈడీ బల్బులను వినియోగించాలని కోరారు. ఐఎస్ఐ మార్కు మోటార్లు, పరికరాలు వాడితే కొంత ప్రయోజనం ఉంటుందన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. దేవరుప్పుల డివిజన్ ఏడీఈ అనిల్‌కుమార్, దేవరుప్పుల, సింగరాజుపల్లి సెక్టార్ ఏఈలు సుధాకర్, రాజవర్ధన్‌రెడ్డి, సబ్ ఇంజినీర్లు సోనియా, ఉదయ్, వినియోగదారులు ఈదునూరి వీరారెడ్డి, మర్రి నర్సింహరెడ్డి, పెద్దాపురం వెంకటేశ్వరశర్మ పాల్గొన్నారు.

సదస్సులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యుత్ వినియోగదారులు

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా

సప్లిమెంటరీ ర్యాండమైజేషన్

జనగామచౌరస్తా, మే 3 : ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. శుక్రవారం జనగామ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా షేక్‌రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో 1441 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయన్నారు. ఇందులో 714 మంది ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఇతర నియోజకవర్గాలకు చెందిన ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు 3,373 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన వివరించారు. నియోజకవర్గాల వారీగా ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినందున మూడు రోజులపాటు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, డీఎస్ వెంకన్న, ఏవో ప్రకాశ్ రావు, తహసీల్దార్ అహ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ భాగంగా శుక్రవారం ఈవీఎంకు సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషానిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులు భాస్కర్, రావెల రవి, విజయ్‌భాస్కర్, చంద్రశేఖర్, అజయ్‌కుమార్, కలెక్టర్ కార్యాలయ ఏవో రవీందర్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎన్నికల సిబ్బంది బాలు, సతీశ్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

ఉపాధి కూలీలను కలిసి ఓటడుగుతున్న శారద

'బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి'

జనగామ రూరల్, మే 3: భువనగిరి లోక్‌స్థానంలో బరిలో నిలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు బొల్లం శారద తెలిపారు. శుక్రవారం మండలంలోని ఎర్రకుంటతండా, పెద్దపహాడ్, గోపరాజుపల్లిలో క్యామ గెలుపుకోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఉపాధిహామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోత్ మంజుల, గ్రామ అధ్యక్షుడు గుండ్లపల్లి రవి, నక్క సత్యనారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, దండు సిద్ధులు, ఆశీర్వాదం పాల్గొన్నారు.

నేడు మాజీ ఎమ్మెల్యే రాజయ్య ప్రచారం

లింగాలఘనపురం, మే 3 : బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే టీ రాజయ్య శనివారం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కోసం గ్రామాల్లో ప్రచారం చేస్తారని తెలిపారు. శనివారం చీటూరు, కిష్టగూడెం, కుందారం, పటేల్‌గూడెం, నవాబుపేట, వడిచర్ల, కొత్తపల్లి, వనపర్తి, నేలపోగుల, నెల్లుట్లలో రాజయ్య ఎన్నికల ప్రచారం చేస్తారన్నారు.

హక్కులను కాలరాస్తున్న బీజేపీ : ఎమ్మెల్యే

దేవరుప్పుల, మే 3: రాజ్యాంగంలో దళిత, గిరిజన, బలహీన వర్గాలకు కల్పించిన హక్కులను కాలరాసేలా బీజేపీ వ్యవహరిస్తోందని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, నాయకులు సురేశ్‌బాబు, ధర్మారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేశ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

చెక్‌పోస్టును తనిఖీ చేసిన డీసీపీ సీతారాం

కొడకండ్ల, మే 3 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యం లో మండలంలోని మొండ్రాయి గిర్నితండ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శుక్రవారం జనగామ డీసీపీ సీతారాం పరిశీలించారు. వాహనాలను తనిఖీ చేసి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మన్‌పహాడ్‌లో మహిళ ఆత్మహత్య

దేవరుప్పుల, మే 3: మండలంలోని మన్‌పహాడ్‌కు చెందిన మామిళ్ల హాల్యమ్మ(54) శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్సై చెన్నకేశవులు తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం.. ఇటీవల జరిగిన దుర్గమ్మ పండుగకు చేసిన అప్పులు ఎలా తీర్చాలనే ఆవేదనకుతోడు ఇంటి స్థలం విషయంలో బంధువులతో గొడవలు జరిగాయి. మనస్తాపానికి గురైన హాల్యమ్మ పురుగుల మందు తాగి మృతి చెందిందని ఎస్సై తెలిపారు.

'మతతత్వ బీజేపీని ఓడించాలి'

స్టేషన్ ఘన్‌పూర్, మే 3 : కేంద్రంలో మళ్లీ అధికారం కోసం పావులు కదుపుతున్న మతతత్వ బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నారని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నారని ఆయన విమర్శించారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, నాయకులు బెలిదె వెంకన్న, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, సీపీఎం మండల కార్యదర్శి మునిగల రమేశ్, నాయకులు కొడెపాక యాకయ్య, గట్ల మల్లారెడ్డి, చిలుముల భాస్కర్, సిద్దుల సుదర్శన్, దైద రాములు పాల్గొన్నారు.

చండికా అమ్మవారికి అభిషేకం

పాలకుర్తి, మే 3 : స్వయంభూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి కొలువైన మండల కేంద్రంలోని క్షీరగిరి క్షేత్రంలో చండికాదేవి అమ్మవారికి శుక్రవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. అర్చకులు అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించారు. సుగంధద్రవ్యాలు, పుష్పాలు సమర్పించి పూజలు చేశారు. అర్చకుడు దేవగిర అనిల్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

దుర్గామాతకు పూజలు

రఘునాథపల్లి, మే 3 : మండల కేంద్రంలోని విజయ దుర్గామాత ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు హోమం నిర్వహించగా, భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. మాజీ సర్పంచ్ పోకల శివకుమార్-లావణ్య దంపతులు అమ్మవారికి పంచామృతాభిషేకం చేసి పట్టువస్త్రాలు సమర్పించారు. వేదపండితులు సంతోష్‌శర్మ, పుల్లయ్యశర్మ, శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 19జీవాలు మృతి

బచ్చన్నపేట, మే 3 : మండల కేంద్రంలో తుప్పతి మల్లేశానిక